19-01-24

**[21-B 102]**

**AT THE END OF FIRST SEMESTER (CBCS PATTERN)**

**GENERAL TELUGU – PRACHEENA TELUGU KAVITHVAM**

**(COMMON FOR ALL DEGREE COURSES)**

**UG PROGRAM (4 YEARS HONORS)**

**(w.e.f. Admitted Batch 2020-21)**

**Time: 3 Hours** **Max. Marks: 75**

విభాగం – అ

1. క్రింది వాటిలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యాలను రాయండి. (8 మార్కులు)

(అ) ''బహుధనధాన్య సంగ్రహము, బాణశరాసన యోధవీరసం
గ్రహము నిరంతరాంతరుదకంబులు ఘాసర సైంధనౌఘనం
గ్రహమ్ము ననేకయంత్రములు గల్గి యసాధ్యము లై ద్విషద్భయా
వహ మగుచుండ నొప్పునె భవత్పరిరక్ష్యము లైనదుర్గముల్.''

లేదా

(ఆ) ''ఆరూఢ ప్రతిమాన విక్రమకళాహంకార తేజోనిధిన్
శ్రీరామున్ సుగుణాభిరాము దెగడన్ జేకొన్న నిన్నాజిలో
దారన్ దొంగిలి తెంచు నిర్ఘురగతిన్ దండించి ఖండింప ము
న్నీ రెట్లైనను దాటివచ్చు నలుకన్ నే డెల్లి శాంతింపుమా.

2. క్రింది వాటిలో ఒక పద్యానికి పాదభంగం లేకుండా పూరించండి. ($1 \times 3 = 3$ మార్కులు)

(అ) ''హరి మర్దింతుమొ? ........ రౌద్రాకృతిన్''

(ఆ) ''ధరణిపు జక్క గట్టెదురు దక్కి ........ నీతి కొల్పునన్''

**2023**

3. క్రింది వాటిలో నాలుగు వాక్యాలకు సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. (4 × 3 = 12 మార్కులు)

(అ) ''వార్తయందు జగము వర్తిల్లుచున్నది''

(ఆ) ''ఆక్షణము వచ్చె త్రిలోకభయంకరాకృతిన్''

(ఇ) ''చెప్పంగ వలయు దగియెడు బుద్ధుల్''

(ఈ) ''కీర్తి యొక్కటి భువి ఖిలము గాకూడు''

(ఉ) ''పారిపోనిచ్చిన బ్రదుకుదుమయ్య''

(ఊ) ''తుచ్ఛపు బల్కులు పల్క బాడియే''

4. క్రింది వాటిలో నాలుగు ప్రశ్నలకు సంగ్రహ సమాధానాలు రాయండి. (4 × 3 = 12 మార్కులు)

(అ) ఉద్యోగులపట్ల రాజు వ్యవహరించవలసిన తీరును తెలపండి.

(ఆ) కోపంతో ఉన్న పరమేశ్వరునితో గణాధిపతులు ఏమని చెప్పారు?

(ఇ) ధౌమ్యుడు పాండవులకు ధర్మోపదేశం ఎందుకు చేశాడు?

(ఈ) శ్రీనాథ కవి గురించి రాయండి.

(ఉ) బాలచంద్రుణ్ణి చూసి నలగామరాజు సైన్యము భయపడిన తీరును తెలపండి.

(ఊ) త్రిజట తన స్వప్నాన్ని గురించి తోటి కావలికత్తెలతో ఏమని చెప్పింది?

5. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

(అ) (i) నారదుడు ధర్మరాజుకు చెప్పిన రాజనీతికి సంగ్రహంగా తెలపండి. (1 × 8 = 8 మార్కులు)

లేదా

(ii) ''దక్షయజ్ఞం'' ఆధారంగా నన్నెచోడుని కవితా వైభవాన్ని తెలపండి.

(ఆ) (i) ధౌమ్యుడు పాండవులకు చేసిన ధర్మోపదేశాన్ని వివరించండి. (1 × 8 = 8 మార్కులు)

లేదా

(ii) 'పలనాటి బెబ్బులు' కథాంశాన్ని వివరించండి.

(ఇ) (i) సీత రావణుని నిందిస్తూ, రాముని కీర్తిస్తూ చెప్పిన విషయాలేవి? (1 × 8 = 8 మార్కులు)

లేదా

(ii) ''పలనాటి బెబ్బులి'' పాఠ్యభాగం ఆధారంగా శ్రీనాథుని కవితారీతులను విశదీకరించండి.

## విభాగం – ఆ

6. క్రింది వాటిలో నాలుగు పదాలను విడదీసి సంధి పేరు రాయండి. (4 × 1 = 4 మార్కులు)

(అ) ధర్మార్థములు

(ఆ) ఎచ్చోట

(ఇ) ఇట్లనిరి

(ఈ) అంజలి యొనర్చి

(ఉ) నట్టేట

(ఊ) అత్యుగ్రము

7. క్రింది వాటిలో నాలుగు సమాసాలకు విగ్రహ వాక్యం, సమాసం పేర్లు రాయండి. (4 × 1 = 4 మార్కులు)

(అ) దశశిరములు

(ఆ) ఆలుబిడ్డలు

(ఇ) పుణ్యాత్ములు

(ఈ) విద్యాజ్వాల

(ఉ) కృపాణధరులు

(ఊ) ధనలుబ్ధులు

8. క్రింది వాటిలో ఒక అలంకారానికి లక్షణలక్ష్య సమన్వయాలు రాయండి. (1 × 4 = 4 మార్కులు)

(అ) లాటానుప్రాసము

(ఆ) ఉపమ

9. క్రింది వాటిలో ఒక ఛందస్సుకు లక్షణలక్ష్య సమన్వయాలు రాయండి. (1 × 4 = 4 మార్కులు)

(అ) ఉత్పలమాల

(ఆ) కందం

---